# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 21, ఏప్రిల్ 2025 పేజీలు - 8


## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : లోక రక్షకుడైన ఏసుక్రీస్తు పునరుత్థానం పొందిన పవిత్ర ఈస్టర్ దినోత్సవం సందర్భంగా ఆలేరు మండలం కొలనుపాకలోని చర్చిలో ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శిలువ పై మరణించిన ఏసు పునరుత్థానం పొందిన ఈస్టర్ దినోత్సవం క్రైస్తవుల మత విశ్వాసంలో ఒక పవిత్ర పుణ్య దినంగా మారింది. నూతన ఆశయాలతో జీవితాన్ని కొనసాగించాలని అన్నారు.

# భూ భారతి చట్టం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ఆదివారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల చట్టం -2025) పై అవగాహన కల్పించారు. ధరణిలో ఎలాంటి సవరణలు చేసేందుకు అవకాశం ఉండేది కాదని,భూ భారతి లో రికార్డులను అప్ డేట్ చేసే అవకాశం ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం భూ భారతిలో ఉందని తెలిపారు. ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని ,మొఖా మీద ఉంటే పట్టా అమలవుతుందని,భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్నీ అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని, ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని, వీటిని సవరించే అధికారం ఆన్లైన్‌లో ఉండదని, కేవలం సంబంధిత అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఆధార్ లాగే భూములకు భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో ఉన్న భూముల వివరాలు ఆధారంగా రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో లేని అప్పీల్ అవకాశం భూ భారతి లో ఉందని ఆమె వెల్లడించారు. మ్యుటేషన్లు ఆటోమేటిక్‌గా జరుగుతాయని, మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో చేయడం జరుగుతుందని, ఒకవేళ 30 రోజుల్లో కాకపోతే, 31వ రోజు ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ అవుతుందన్నారు. మ్యుటేషన్,రిజిస్ట్రేషన్లు తప్పుగా చేసినట్లయితే సంబంధిత అధికారిపై చర్య తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ధరణి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్లు సవరణలు చేసే అధికారం లేదని, ఇప్పుడు జిల్లా స్థాయిలోనే సవరణలు చేసే అధికారం ఉందని ఆమె తెలిపారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని తీసివేసి ధరణి స్థానంలో కొత్త చట్టం తెస్తామని చెప్పడం జరిగిందని, వాగ్దానం మేరకు భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. రైతులకు ధరణిలో లేని ఎన్నో వెసులుబాటులన్నీ భూ భారతి చట్టం కల్పిస్తుందని, ఇందులో అప్పీల్ అవకాశం ఉందని ,గతంలో భూముల సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ రైతులు తిరిగే వారిని, ఇప్పుడు ఆ అవసరం లేదని తెలిపారు. భూ భారతి ద్వారా అసైన్ భూములు, పిఓటి భూములు, సాదా బైనమా వంటి అన్నింటికీ పరిష్కారం దొరుకుతుందని అన్నారు. తమ ప్రభుత్వం భూ భారతి వంటి ప్రతిష్టాత్మక చట్టంతో పాటు, 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని, సన్నబియ్యాన్ని ఇస్తున్నదని చెప్పారు. అంతేకాక బైపాస్ రోడ్డు, డబుల్ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి సంక్షేమ పథకాలన్నింటిని, వాగ్దానాలన్నింటిని సంవత్సరంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆర్డిఓ అశోక్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, వైస్ చైర్మన్ వెంకన్న, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

## యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలి


### ఎమ్మెల్యే మందుల సామేల్





నూతనకల్, మేజర్‌న్యూస్ : యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో మురారి మెడికల్, జనరల్ స్టోర్స్ యజమాని పసుల రవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్,కూల్ వాటర్ కేంద్రమును ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, నాయకులు జలగం యాగనందం, వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్, లింగాల రాములు, సుధాకర్ యాదవ్, గుగులోత్ కృష్ణ నాయక్, శ్రీరాములు, వెంకటయ్య నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : శ్రీ విశ్వవసు నామ సంవత్సరం ఉత్తరాయణం చైత్రమాసం కృష్ణ పక్షం వసంత ఋతువు సప్తమి ఆదివారం ఏప్రిల్ 20వ తేదీ కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరి నట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయ మానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

సూర్య



# "పాల రైతుల రాష్ట్ర సదస్సు"ను జయప్రదం చేయండి

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రైతు సంఘం జిల్లా అఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన భువనగిరి సుందరయ్య భవన్ లోజరిగింది. ఈ సమావేశం అనంతరం పాల రైతుల రాష్ట్ర సదస్సు కరపత్రం ఆవిష్కరించిన తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ ఏప్రిల్ 24న ఆలేరులో జరిగే పాల రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందు తున్నారని, వ్యవసాయంతరువాత రెండవ ప్రధాన ఆధారంగా పాల ఉత్పత్తిఉన్నది. ప్రకృతి వైపరీత్యాలతో వ్యవసాయం దెబ్బతిన్నప్పుడు లక్షలాది కుటుంబాలకు పాల ఆదాయమే ప్రధాన వనరుగా ఉంది పాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో మదర్ డైరీ విజయ డైరీ కరీంనగర్ డైరీ ముల్కనూరు డైరీలతో పాటుగా ప్రైవేటు సంస్థలు అతి తక్కువ రేట్లకు పాలు సేకరించి కాలం రైతులకు నష్టం కలిగిస్తున్నారు. పాల రైతులకు పశువుల దాణా, ధరలు పెరిగి పశు పోషణ కష్టంగా మారింది. కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వవిధానాలతో పాల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని విదేశీ పాలను, పాలపొడిని, పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటూ దేశీయ పాల రైతులకు నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వము విదేశీ దిగుమతులను నిషేదించాలని, దిగుమతి సుంకాలను పెంచటం దిగుమతులపై నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు. విజయ్ డైరీ, మదర్ డైరీ ప్రతి 15 రోజుల కొకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉండగా 2,3 మాసాలుగా బిల్లులు చెల్లించడంలో విఫలమైనాయని, గతంలో పాల రైతులతో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వచించిన ఫలితంగ విజయ డైరీ 3 బిల్లులు మదర్ డైరీ 1 బిల్లు చెల్లించారని తెలిపారు. 1 లీటరుకు 5 రూ.ప్రోత్సాహకం రైతుల ఖాతా లలో జమ చేయాలని, పశు దాణా సబ్సిడితో అందించాలని, రైతులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.పాల రైతుల సమస్యలపై రాష్ట్ర సదస్సులో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యా చరణ రూపొందించి పోరాటాలను నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్, మంగ నర్సింహులు, జిల్లా సహాయ కార్యదర్శి కోమటి రెడ్డి చంద్రా రెడ్డి, రైతు సంఘం నాయకులు దయ్యాల నర్సింహ, పాండాల మైసయ్య గోరె మియ్యా పాల్గొన్నారు.

# అంబేద్కర్134వ జయంతి ఉత్సవాలు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని కలకోవగ్రామంలో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం గ్రామంలో చిత్రపటాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కలకోవ గ్రామ వాసి అయినా చిర్రా గోపరాజు ఎస్సై (హైదరాబాద్) మాదాపూర్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై గోపరాజు చేతిలోనే కదా అంబేద్కర్ చిత్రపటాలను ఇంటింటికీ పంపిణీ చేయడంజరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రతిఒక్కరు గ్రామంలో చైతన్యవంతమై ఉన్నత చదువులు చదివిఉద్యోగాలు సాధించాలని, లక్ష్యంతో చదువుకోవాలని, యువత ఇంటర్మీడియట్, డిగ్రీ, మధ్యలోనే చదువులను ముగించడం వలన యువత పెడదారి పట్టే మార్గం ఉన్నదని, ప్రతి ఒక్కరు కూడా చదువుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,కోరారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానీయులువారు రాసినటువంటి రాజ్యాంగ పొలాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతకు మీరంతాఆదర్శం కావాలని ప్రతిఒక్కరుఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలనుసంపాదించాలని ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, మాజీఉపసర్పంచ్ పాతకోట్ల బాలయ్య, బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు, స్వేరో మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, కుడుముల వెంకటేశ్వర్లు, పాతకోట్ల లింగయ్య, మునగలేటి తిరపయ్య, కుడుముల బిక్షం, మునగలేటి శ్రావణ్, కుడుముల రాంబాబు, మునగలేటి విగ్నేష్, మునగలేటి వెంకటేష్, కుంబజడ వీర స్వామి, బచ్చలకూరి సత్యం, పాతకోట్ల సురేష్, మునలేటి వీరయ్య, గద్దల నాగయ్య, బచ్చలకూరి రాజేష్, ఉప్పరి వంశీ, గద్దల ఋషి, ఉప్పరి భరత్ పాల్గొన్నారు.

# తులసి వనంలో గంజాయి మొక్కలు మొలుస్తున్నాయి

## ఐద్వా జాతీయ నాయకురాలు జ్యోతి



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాయుధ పోరాటం నడిపి నిజాం రజాకార్‌ల దొరల తరిమిన గడ్డపై తులసి వనంలో గంజాయి మొక్కల లాగా మతోన్మాద పార్టీలు పాగా వేయడంకోసం ప్రయత్నిస్తున్నాయని మతోన్మాద పార్టీలను కూకటివేళ్లతో పెకిలించివేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకురాలు జ్యోతి మహిళకు, ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళా హక్కుల పరిరక్షణ కోరుతూ ఐద్వా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర యాత్ర శనివారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రిన్స్ చౌరస్తాలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు, హింస పెరిగిందని బీజేపీ పాలిత మణిపూర్ రాష్ట్రం నడి బజారులో భారత మతలను నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్ దేశం సిగ్గుతో తలదించుకుందని గుర్తుచేశారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో సమాచారం ప్రకారం రోజు 86 మంది మహిళలపై అఘాయత్యాలు జరుగుతున్నాయని, దేశంలో ప్రతి 17 నిమిషాలకు ఒక భారత మాతపై అఘాయిత్యం జరుగుతున్నదని బిజెపి పాలనకు ఈ ఘటనలే నిదర్శనమన్నారు. రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షులు, బిజెపి నాయకులు బ్రీజ్ భూషణ్ సింగ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ కనీసం అతనిని బిజెపి మోదీ ప్రభుత్వం శిక్షించ లేదని ఇది బిజెపి నిజస్వరూపమని తెలియజేశారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కావాలని మనువాద సిద్ధాంత బిజెపి చెప్తుందని కానీ నేడు కాలం మారిందని మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలియజేశారు.మోడీ ప్రభుత్వం మహిళల శ్రమ దోపిడీ కోసం 12 గంటలు లేబర్ కోడ్‌ల రూపంలో తీసుకొచ్చారని దీనికి వ్యతిరేకంగా మహిళలు హక్కుల కోసం ఎనిమిది గంటల పని కోసం సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, జిల్లా అధ్యక్షురాలు రామేశ్వరి, జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణిలు పాల్గొనగా ఐద్వా జాతాకు సంఘీభావంగా వ్యకాస జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సిఐటియు టౌన్ కార్యదర్శి గంధమల్ల మాతయ్య, యస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, పియన్ యం జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ, వివిధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు. ఈ సభలో ఐద్వా జిల్లా కమిటి సభ్యులు మాయ రాణి, దొడ్డి అండాలు, ఆవుల కళమ్మ, యండి రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి
- మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు
- ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్‌కి అభినందన వెల్లువ




మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యం అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథ మికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవం వేడుకలకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో వార్షికో త్సవం అనేది విద్యా సంవత్సరాంతంలో నిర్వహించే ఒక ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేందుకు ఒక మంచి వేదిక అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో లక్షల రూపాయలను వెచ్చించి చదివే విద్యార్థుల కంటే ఏలాంటి ఖర్చు లేకుండా చదువుకుంటున్న విద్యార్థుల ప్రతిభ ఎంతగానో ఆకట్టుకోవడం అభినందనీయం అన్నారు.ప్రైవేట్ పాఠకులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చక్కటి విద్యను అందిస్తున్న మునుగోడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సేవలు మరువలేనివి అన్నారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవం వేడుకలు సాధారణంగా జరుగవు కానీ మునుగోడులో కనివిని ఎరుగని రీతిలో జరుగడం చాలా సంతోషకరమన్నారు. అందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారం ఉండటం చాలా అభినందనీయమని ఇదే స్ఫూర్తితో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులను కోరారు. ఈ పాఠశాల నుండి ఇప్పటి వరకు 40 మంది గురుకుల సీట్లు సంపాదించడం అంటే ఉపాధ్యాయులు కృషి ఎంత ఉన్నదని అనడానికి నిదర్శనం అన్నారు. జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు జరుపడం చాలా అరుదు అన్నారు. అందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ కృషి, పట్టుదల, అంకిత భావానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. అనంతరం వార్షికోత్సవం వేడుకలకు సహకరించిన పలువురు పూర్వ విద్యార్థులను, తాజా మాజీ ప్రజా ప్రతినిధులను శాలువాలతో మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రాధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండల వైద్యాధికారి తాళ్ళపల్లి మల్లేష్, తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, ఎస్సై ఇరుగు రవి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు భీమనపల్లి సైదులు, స్థానిక తాజా మాజీ సర్పంచ్ మీర్యాల వెంకన్న, తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శాహద, పిఆర్టియు మండల అధ్యక్షుడు యూసుఫ్ పాషా, మజీద్ బాబా, బొడ్డు నాగరాజు గౌడ్, ఉప్పునూతల రమేష్, మునుగోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు జయశ్రీ, అపర్ణ, నవ్య, భవాని, లక్ష్మి ప్రసన్న సవిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టేకుల సోమవారంలో భారీ వర్షం

## భారీ వృక్షం విరిగి రోడ్డుకు అడ్డంగా పడడంతో ట్రాఫిక్ జామ్





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో ఈదురు గాలులతో భారీ వర్షం కురవడంతో భువనగిరి నల్గొండ హైవే రోడ్డు టేకుల సోమవారం గ్రామం మధుర పడమటాల గూడెం వద్ద భారీ వృక్షం విరిగి రోడ్డుపై పడడం వల్ల వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయి సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ వి.యుగంధర్ గౌడ్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సిబ్బందితో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును జెసిబి తో తొలగించి ట్రాఫిక్ జామ్ కాకుండా చూశారు అంతేకాకుండా ఎద్దులగూడెం గ్రామం చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కేంద్రంలో వర్షం కురవడంతో వడ్లు తడిసి ముద్దాయాయని రైతులు వాపోయారు అధికారులు వెంటనే స్పందించి ధాన్యాన్ని త్వరగా తరలించే ప్రక్రియ చేయాలని రైతులు కోరారు పకృతి వైపల్యం వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ప్రాణదాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన ఇరుగు రమేష్ ఎల్లమ్మల కుమారుడు విష్ణు మార్చి 6వ తారీఖున అనారోగ్యంతో మృతి చెందగా మానసికంగా మనోవేదనకు గురై అనారోగ్యం పాలైన తల్లి ఎల్లమ్మ ఖమ్మం రమా హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నది. ఎల్లమ్మకి కుటుంబ పోషణ భారమై, మెరుగైన వైద్య చికిత్స చేయించుకోవడానికి ఆర్థికంగా స్థోమత లేక, సెంటు భూమి లేక, ఉండడానికి సొంత ఇల్లు లేక ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని మేడి ఫౌండేషన్ కృష్ణ ద్వారా విషయం తెలుసుకొని ప్రాణ దాత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్ గ్రూప్ సభ్యులు, అలాగే సామాజిక మాధ్యమాల ద్వారా ఫండింగ్ జమ చేయగా అయిన 10,000 రుపాయలను ఆదివారం ఇరుగు ఎల్లమ్మకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాణ దాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్, మేడి ఫౌండేషన్ కృష్ణ ఎల్లమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యుల సమస్యలన్నింటినీ ప్రభుత్వం పరిష్కరిస్తుంది

## గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తాం

## జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు




కోదాడ, మేజర్‌న్యూస్ : గ్రామీణ వైద్యుల సమస్యలన్నిటిని ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిల సహకారంతో ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో తెలంగాణ ఆర్ఎంపి ,పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులపై దాడులు జరగడం బాధాకరమని, గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం నుంచి రక్షణ కల్పిస్తామన్నారు. గ్రామాల్లో పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స చేసి ప్రాణాలు కాపాడే దేవుళ్ళు గ్రామీణ వైద్యులు అని కొనియాడారు. గ్రామీణ వైద్యులకు ఫస్ట్ ఎయిడ్ చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున సర్టిఫికెట్ను అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అన్నింటిని వర్తింప చేస్తామన్నారు.కోదాడలో గ్రామీణ వైద్యుల సంఘం భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయించాలని సంఘం పక్షాన విజ్ఞప్తి చేయగా స్పందించిన ఆయన ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో సంఘ భవనానికి స్థలం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమరులైన ఆర్ఎంపీలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీనియర్ గ్రామీణ వైద్యులకు మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని వంకమామిడి, ధర్మారెడ్డి పల్లి గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారము చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. అదేవిధంగా మండల పరిధిలోని ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, గౌస్ కొండ గ్రామాలలో, పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్, నారాయణగిరి, మద్దివానిగూడెం, సీతవాణిగూడెంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఏపి ఎం.నీరజ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుర్వి వెంకటేష్ గౌడ్, మర్రి రాజిరెడ్డి, కుక్క దానయ్య, మద్ది అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్య, బండారు ప్రకాష్ రెడ్డి, రమేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెవైఎం ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దిష్టి బొమ్మ దహనం



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా మన శత్రుదేశం అయిన పాకిస్తాన్ కు మద్దతు తెలపిన మూర్ఖుడు అని విమర్శించారు. ఇలాంటి అజ్ఞాని మన దేశంలో పుట్టడం మన దౌర్భాగ్యం అని మండి పడ్డారు. ప్రధాని మోడీ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది నోరు అదుపులో పెట్టుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీభారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శి పుల్కరం సైదులు, మండల ప్రధాన కార్యదర్శి మొగుదాల శంభు గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు బోలుగూరు కృష్ణ, బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి నర్సింహ, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు అంతటి ఆంజనేయులు, బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ జుట్టు అనిల్, యువ మోర్చా మండల కార్యదర్శి దోటి శ్రీను, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బొల్లపల్లి వెంకన్న, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి వడపల్లి శంకర్, బూత్ అధ్యక్షులు సూర శ్రీశేలం, జులకంటి శంకర్, చంద్రమౌళి, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే రాజన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు

## కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే రాజన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప అన్నారు. ఆదివారం మండలంలోని కొరటికల్ గ్రామంలో ఎస్సీ కాలనీలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ఖర్చులతో వేయించిన మంచి నీటీ బోరును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో మంచినీరు లేక కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇట్టి విషయం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేగ వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎస్సీ కాలనీకి బోరు వేయించారన్నారు. అట్టి బోరు విజయవంతం అయిందని హర్షం వ్యక్తం చేశారు. అడగగానే బోర్ వేయించి మోటార్ ఫిట్టింగ్ చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు, సిపిఐ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

మునగాల, మేజర్‌న్యూస్ : సోమవారం నేల మరి, తాడువాయి, వెంకట్రాంపురం, కలకోవ ఫీడర్లు లైన్లో తగులుచున్న చెట్లను చెట్ల కొమ్మలను తొలగించుచున్నందువలన విలేజ్, అగ్రికల్చర్ పరిధిలో ఉదయం 7: 00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడును కావున ప్రజలందరూ సహకరించగలరని ఏఈ వికాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య www.suryaa.com

21-04-2025 సోమవారం

# ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్ణాంధ్ర రథసారధి అమరావతి రూపశిల్పి విజనరి లీడర్ స్ఫూర్తి ప్రదాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఆది వారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ ఓరు గంటి ప్రభాకర్, జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్ఎస్సి కార్యవర్గ సభ్యులు శ్రీమన్నారాయణ, పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ రావు, పూర్ణ శంకర్, వసంత కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండ లంలోని ముకుందాపురంలో గల వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అలాంటి గొప్ప నాయకుడు అడుగుజాడల్లో నడవడం మా అదృష్టంగా భావిస్తున్నామని ఆ పార్టీ సేవలో ఆయన చూపిన మార్గంలో పైన ఇస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఇలాంటి జన్మదినోత్సవాలు చంద్రబాబు మరెన్నో జరుపుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామంలో ఉన్న



ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా కోదాడ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ సంయుక్త ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాం గులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాదెండ్ల గోపాల్ రావు కొండ పావులూరి వెంకటేశ్వరరావు అమరవరపు శ్రీమన్నారాయణ, బిజేపి నాయకులు జల్లా జనార్దన్ రావు, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య




మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దార్శనికుడు పేదరిక నిర్మూలన కోసం విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో దేశంలోనే ఆదర్శ నాయ కుడు అని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి రేగు బాల నరసయ్య కొనియాడారు. చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల శ్రీశైలం యాదవ్, దుర్గ పతి కృష్ణ చారి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

***నూతనకల్ :*** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండల





పరిధిలోని రెండవ భద్రాద్రి మిర్యాలలో ఆదివారం శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జిల్లా నాయకులు దండెంపల్లి నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో బీసీల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి, శక్తి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి టిడిపి ఇన్చార్జ్ ఆకారపు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆకుల రమేష్, పాల్వాయి బాలయ్య, నాయకులు బొందేకోల శివ, కొమ్ములింగయ్య, కొడిశాల లింగయ్య, గిరిశెట్టి సందీప్, చామకూరి శ్రీను, నరేందర్, చిలివేరి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

***కోదాడ :*** తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ మాజీ సెక్రెటరీ ముత్తినేని



సైదేశ్వర ఆధ్వర్యంలో శ్రీరంగాపురంలోని శ్రీ అభయ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తదనంతరం ఖమ్మం క్రాస్ రోడ్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా నందు కేక్ కట్ చేశారు. కోదాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే మా ముందున్న కర్తవ్యం అని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గంలో బలోపేతం చేయడం కొరకు నియో జకవర్గ స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు అందరి సహాయ సహకారాలతో పార్టీని బలోపేతం చేయటం కొరకు కృషి చేస్తానని సైదేశ్వర రావుఅన్నారు. చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో నల్లగొండ పార్లమెంట్ మాజీ కార్యదర్శి కొల్లు నర్సయ్య,మండల పార్టీ మాజీ అధ్యక్షులు సాతులూరు గురవయ్య, కోదాడ పట్టణ మాజీ అధ్యక్షులు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, కొత్త నరేష్ రెడ్డి, సోమపొంగు సహదేవ్, సజ్జ రామ్మోహన్రావు, నాగేశ్వరరావు, బత్తినేని రవీంద్ర, తాళ్లూరి సూర్యనారాయణ, దండా నాగేశ్వరరావు, కొల్లు నరసింహారావు, తూముల ఏడుకొండలు, హనుమంతరావు, బత్తినే నాగేశ్వరావు, నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాభిషేకంలో పాల్గొన్న భక్తులు

## క్యూలైన్‌లలో భక్తులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది. ఆలయ పరిసరా లన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు. ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. వేసవి రద్దీ దృష్ట్యా, కొండపై భక్తుల సౌకర్యార్థము చలువ పందిర్లు, జర్మనీ హాంగర్ షెడ్స్, తాగునీటి సౌకర్యం, ఆలయ మాఢ వీధిలో కూల్ పెయింట్ ఏర్పాటు చేపట్టిన ఆలయ ఈవో భాస్కర్ రావు.

# నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసిన లింగస్వామి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన సిలివేరు లలిత బిక్షపతి దంపతుల కూతురు స్వప్న వివాహము మాదుగులపల్లి వివి ఎన్ గార్డెన్లో ఆదివారం జరిగింది. లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు బొడిగె లింగస్వామి నూతన దంపతులకు పట్టు వస్త్రాలు అందజేశారు అదేవిధంగా నూతన వధూవరులను గ్రామ పెద్దలు తదితరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేశం, రామ్మూర్తి, రాజు, వెంకటేశం, లింగస్వామి, కిరణ్ దేవేందర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి ఎమ్మెల్యే ఫోటోలకు పాలాభిషేకం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : సన్న బియ్యం ఇచ్చి పేదలకు ఎంతో ఉపయోగకరమైన పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపుతూ స్థానిక వడ్డెర కాలనీలో ఆదివారం కాలనీవాసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నారని అలాంటి నాయకుని, ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం జరుగుతోందని వాటిని నమ్మెదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు చౌదరి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను,కూరెళ్ళ శ్రీరాములు,బండెల రవి, గొలుసుల సోమయ్య, గొలుసుల దుర్గయ్య, ఆలకుంట్ల రాజు, ఆలకుంట్ల సమ్మయ్య, పరుశురాముడు, కృష్ణయ్య మహిళలు పాల్గొన్నారు.



# 27న వరంగల్ సభను జయప్రదం చేయండి



మునగాల, మేజర్‌న్యూస్ : పోయింది అధికారం మాత్రమే.తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే అని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం అన్నారు. మునగాల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తొగర్ రమేష్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతంకోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిలుగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభకు మునగాల మండలం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని వారు పిలిపునిచ్చారు. ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసొల్లా గుండెల్లో రైళ్లు పరుగేత్తాలి అని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చె అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు.ఉద్యమ స్పూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం.భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల గ్రామ అధ్యక్షుడు ఉడుం కృష్ణ,సుంకరి అజయ్ కుమార్, సీతారాములు, రామ్ రెడ్డి, నర్రా వెంక రెడ్డి, ఎల్పి రామయ్య, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండలా అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

**నూతనకల్ :** ఈ నెల 27న వరంగల్‌లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ



మహా సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో చలో వరంగల్ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటికి ఒకరు చొప్పున భారీ ఎత్తున రైతులు, యువకులు, కార్మికులు, కర్శకులు సభకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నాయకులు గాడుదుల లింగరాజు యాదవ్, మందడి సోమిరెడ్డి, బత్తుల విద్యాసాగర్, మొగుళ్ళ వెంకన్న,మల్లికార్జున్,విజయ్, కుమార్, వీరుయాదవ్, వెంకన్న, సురేందర్, కోటియా, శ్రీనివాస్ రెడ్డి, సైదులు,నవీన్,సతీష్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** ఈ నెల 27న వరంగల్‌లో జరుగు రజతోత్సవ సభను విజయవంతం



చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య కార్యకర్తలను కోరారు. ఆదివారం మండల పరిధిలోని బాపని బావి తండాలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బుక్యా శ్రీను, మాజీ సర్పంచ్ వీరు నాయక్, భిక్షా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-2008 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగారెడ్డి, రాములు, జయప్రకాశ్ రెడ్డి, కౌసల్య, కవిత, ఝున్సీ, పూర్వ విద్యార్థులు కరుణాకర్, సైదులు, అమరేందర్, రవీంద్రచారి, సురేష్, శివశంకర్, శ్రీను పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మండలం ఉరుమడ్ల జడ్పీ ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్



పదవ తరగతి పూర్తిచేసుకుని 25 ఏళ్లు పూర్తి కావడంతో ఆదివారం హోటల్ వివేరాలో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహిం చారు. హైదరాబాద్, నకిరేకల్ నల్లగొండ, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 50 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆత్మ శాంతి కోసం నివాళులర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహా రావు రాంప్రసాద్, కుకడాల గోవర్ధన్, పాలకూరి నోములు, యోగేంద్రనాథ్, జ్యోతిని వెలిగించి సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం గురువులకు శాలువా, పూలమాలలతో సన్మానించారు.

# మృతురాలి కుటుంబానికి చేయూత

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చిందం ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు ఆదివారము వంశరాజ్ సంక్షేమ సంఘం పట్టణ గౌరవ సభ్యులు చిటికల జంగయ్య మానవతా దృక్పథంతో దశదినకర్మకు తనవంతు ఆర్థిక సహాయంగా 15 వేల రూపాయల వంట సామాగ్రిని అందజేసి వారి కుటుంబానికి చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో వంశరాజ్ సంక్షేమ సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు చిందం పాండు, సభ్యులు కంచుగంట్ల నాగేష్, చిందం స్వామి, ఒంటెద్దు శేఖర్, ఒంటెద్దు వీరస్వామి, ఒంటెద్దు వెంకటేశం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో

# కోదాడ క్రీడాకారుల ప్రతిభ



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ 2025 పోటీల్లో కోదాడ ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు సత్తా చాటారు. హైదరాబాదులో శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సూర్యాపేట జిల్లాలో కోదాడ ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పాలడుగు ఖ్యాతి నుంచి శిక్షణ పొందిన 14 మంది క్రీడాకారులు పాల్గొని ఓవరాల్‌గా రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. వీరిలో సాధిఖ్, పవిత్ర, సౌజన్య రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నుంచి కాంస్య పతకం అందుకున్నారు. లక్ష్మీ ప్రసన్న, విజయ, మహేశ్వరి, వర్షిత, ఖాతిజాబేగంలు గోల్డ్ మెడల్ అందుకోగా ఊహవిజేత, గౌరీ, అనూషలు వెండి పతకాలను తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కోచ్ ఖ్యాతి మాట్లాడుతూ తన అకాడమి నుంచి క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందని, రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కూడా కోదాడ ప్రాంతం నుంచి క్రీడాకారులను తీర్చుదిద్దుతానని తెలిపారు.

# పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా చేయూత

### - పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ 16వ వార్డ్‌కి చెందిన గడ్డం శ్రీనివాస్ గత కొన్ని రోజులు క్రితం బీబీనగర్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొన్ని చేతులు, భుజం బొక్కలు విరిగి బలమైన గాయాలు తలగడం తో,కొన్ని రోజులు హాస్పిటల్లో చికిత్స చేయడం జరిగింది. ఇంకా గాయాలు మానడానికి సమయం పడుతుంధి గడ్డం శ్రీనుకు తల్లిదండ్రులు లేరు అని, అత్తమామ వాళ్ళ ఇంట్లో నే ఉంటూ బట్టల షాప్‌లో పన్ని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శ్రీను కు భార్య ముగ్గురు చిన్న పిల్లలు, ఇల్లు గడవడమే కష్టంగా ఉన్న సందర్భంలో పొలిశెట్టి అనిల్ కుమార్ మాజీ కౌన్సిలర్ జిల్లా గ్రంథలయ డైరెక్టర్ పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వారి బాధలను అర్థం చేసుకొని, వారి ఇంటికి వెళ్లి శ్రీను ను పర్మార్శించి ధైర్యం చెప్పి మందులకు గానును మరియు రేషన్ గాను పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 10000/- పది వేల రూపాలు వారి భార్య దివ్య కు ఆర్థిక సాయం చేసినారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ లో వారి కుటుంబంను అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో లక్ష్మణ్, పత్తి రమేష్, మెరుగు ఆంజనేయులు, వస్తుపుల అభినేయ, పాలడుగు మహేష్, కిట్టు,రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ స్టేడియంలో నార్త్‌స్టాండ్‌కు నా పేరు తొలగించడం అన్యాయం : మాజీ క్రికెటర్ అజారుద్దీన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు తన పేరును తొలగించడంపై ఇండియన్ క్రికెట్ మాజీ కెప్టెన్, క్రికెటర్ అజారుద్దీన్ అసహనం, అసంతృప్తి వ్యక్తం చేశారు. అజారుద్దీన్ పేరును ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్ నుంచి తొలగించాలంటూ అంబుడ్స్‌మెన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించిన నేపథ్యంలో అజారుద్దీన్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదేళ్ళ పాటు ఇండియన్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా, 19 ఏళ్ళు క్రికెటర్‌గా దేశ క్రికెట్ జట్టుకు సేవలందించానని అలాంటి తన పేరుపై ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ స్టాండ్‌గా పేరు పెట్టుకున్నారని దానిపై కొంత మంది కావాలని రాజకీయం చేసి లార్డ్స్ క్రికెట్ క్లబ్‌తో కోర్టుల్లో పిటిషన్లు వేయించారని అన్నారు. తనపై వచ్చిన పలు ఆరోపణలను గతంలోనే కోర్టు కొట్టేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఒక హైదరాబాదీగా దేశం గర్వించే స్థాయిలో తాను ఎదిగానని కొంత మంది కుట్రలు పన్నుతూ చేస్తున్న కుట్రలకు తాను న్యాయపరంగా సమాధానం చెప్తానిన అన్నారు. దేశ న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని ఈ వ్యవహారంపై పై కోర్టులకు తాను వెళ్తానని అన్నారు. నా జీవితాన్ని క్రికెట్ కోసం అంకితం చేశానని ఎంతో కష్టపడ్డానని అన్నారు. ఉదయం నుంచి తనకు వేలాదిగా తన అభిమానులు, శ్రేయోభిలాషులు ఫోన్లు చేస్తున్నారని నార్త్ స్టాండ్స్‌కు తన పేరును తొలగించడాన్ని వారు ఖండిస్తున్నారని అన్నారు. ఆనాడు క్రికెట్ అభిమానుల కోరిక మేరకే తన పేరును స్టాండ్స్‌కు పెట్టారని అన్నారు. హెచ్‌సీఏలో సైతం ఎన్నో విభేదాలు ఉన్నాయని ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో కూడా టిక్కెట్ల వ్యవహారంపై జరుగుతున్న పరిస్థితి ప్రతి ఒక్కరికి తెలుస్తుందని అన్నారు. తాను హెచ్‌సీయూ నుంచి లీగ్ మ్యాచ్‌లు సైతం జరగడం లేదని అది ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు.

అజారుద్దీన్ పేరు తొలగింపుపై అభిమానుల ఆందోళన..

క్రికెటర్ అజారుద్దీన్ పేరును ఉప్పల్ స్టేడియంలో నార్త్‌స్టాండ్ నుంచి తొలగించాలంటూ అంబుడ్స్‌మెన్ కోర్టు ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో అజారుద్దీన్ అభిమానులు బంజారాహిల్స్‌లో ధర్నా చేశారు. అజారుద్దీన్‌ను కావాలంనే కొంత మంది రాజకీయ కక్షలతో వేధిస్తున్నారని ఇలాగే కొనసాగితే హెచ్‌సీఏ ముందు తాము ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

# నాలుగున్నర లక్షల హవాలా డబ్బును స్వాధీనం చేసుకున్న సుల్తాన్‌బజార్ పోలీసులు....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్రమంగా ద్విచక్రవాహనంమీద హవాలా డబ్బులను రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకుని వారివద్దనుంచి నాలుగున్నర లక్షల హవాలా డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాసాచారి తెలిపారు. హనుమాన్ టెక్డీవద్ద తమ పోలీసులు వాహనాలను తనిఖీచేస్తుండగా, ఇద్దరు ద్విచక్రవాహనదారులు హవాలా డబ్బులను తరలిస్తున్నట్లు తమకు సమాచారం లభించడంతో, తమ పోలీసులువలపన్ని,ఈ రెండు ద్విచక్రవాహనాలను తనిఖీ చేయగా, ఓ నల్లని కవర్‌లో నాలుగున్నర లక్షల హవాలా డబ్బులు కనిపించడంతో,వాహనాదారులు తమ తప్పును పోలీసులముందు ఒప్పుకోవడంతో, సుల్తాన్‌బజార్ పోలీసులు నగదును స్వాధీనం చేసుకుని,వారిద్దరిని అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజక వర్గం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీఎస్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహనరావు ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు యూసఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ లేబర్ అడ్డ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా కెక్ కట్ చేశారు. మెట్రో పిల్లర్ కి కట్టిన 24 అడుగుల చంద్రబాబు కటౌట్ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది . వీరమాచినేని రత్నాకర్ రావు, ఎస్టీ సెల్ గోపి, టీడీపీ సీనియర్ నాయకులు మహానంది, అమ్మ ప్రాపర్టీ శ్రీను, కృష్ణ, రాజు నాయక్, రావు, ప్రమీల, జాన్సీ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో తల్లి కూతురుకి చోటు

## సెంట్రల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ తేజస్వి సరికొత్త రికార్డు



ఎల్బీనగర్, మేజర్ న్యూస్: ప్రతిభను గుర్తించడంలో ఉన్నతమైన శిఖరంలాటి స్థానం గిన్నిస్ వరల్డ్ రికార్డ్. మరి అటువంటి వరల్డ్ రికార్డు లోకి పేరు దక్కించుకోవడం అంత సులభమైన వ్యవహారం కాదని అందరికీ తెలిసిందే. మరి ఒకేసారి తల్లి కూతుర్లు గిన్నిస్ వరల్డ్ రికార్డు లోకి ఎక్కడం చాలా అరుదుగా చూస్తుంటాం. వివరాల్లోకి వెళితే కోటి రీజినల్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ లో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్న సిరియాల తేజస్వి, తన కూతురు బి .జోయానా ఇవాంజెలిన్ మౌంట్ కార్మెల్ గ్లోబల్ స్కూల్ బడంపేట్ లో రెండవ తరగతి చదువుతోంది. అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసి చూపించారు ఈ తల్లి కూతుర్లు. మొదటి నుండి సంగీతంపై మక్కువను పెంచుకున్న తేజస్వి ఖాళీ సమయంలో కీబోర్డుపై స్వరాల ప్లే గిటారు ప్లే చేస్తూ తన మెదడుకు పదును పెట్టడంతో ఆ ప్రభావం కాస్త ఆమె కూతురుపై పడిందని చెప్పుకోవచ్చు. ఇద్దరు కూడా కీబోర్డుపై స్వరాల ప్లే లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చోటు దక్కించుకున్నారు. విజయవాడ హాలేలుయ మ్యూజికల్ స్కూల్ ఆధ్వర్యంలో ఒక గంట నిడివి సమయంలో దాదాపు 1046 మంది ఒకే సమయంలో ఇన్‌స్టాగ్రామ్ లోని సంగీతంలో ఎలక్ట్రానిక్ పియానో (కీబోర్డు) ద్వారా కొన్ని పాటలు ప్లే చేయడం జరిగింది. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ వారి లిస్టులో ఈ కార్యక్రమం నమోదయింది. లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఎడ్యుకేటర్ మిస్టర్ రిచర్డ్ స్టండింగ్ 1046 మంది విద్యార్థులను విజేతలకు ప్రకటించాడు. ఈ మేరకు ఏప్రిల్ 14న హైదరాబాద్ హాలేలుయ మ్యూజికల్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ బ్యాంక్ మేనేజర్ తేజస్వి తన కూతురుతో గిన్నిస్ బుక్ రికార్డు అందుకోవడం విశేషం. అనంతరం మేనేజర్ తేజస్వి మాట్లాడుతూ తన కూతురుతో పోటీపడి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం తనకు ఎంతో గర్వంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాదులోని మౌంట్ కార్మెల్ గ్లోబల్ స్కూల్ రెండవ తరగతి చదవడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేసింది. కాగా నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ గా గతంలో విధులు నిర్వర్తించిన సిరియాల తేజస్వి అక్కడి మండల ప్రజల మన్ననలు పొందారు. రికార్డు సాధించడంతో మర్రిగూడెం మండలంలో సైతం ఆమెకు శుభాకాంక్షలు వెలువిరిశాయి. అతి చిన్న వయసులో జోయాన అవార్డు సాధించడం పట్ల తల్లిగా తేజస్వికి ఆనందానికి అవధులు లేవంటే నమ్మడం అతిశయోక్తి కాదు. తల్లి కూతుర్లు అవార్డు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# మర్యాదపూర్వక కలయిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర ధార్మిక సలహాదారులు ఆర్ గోవిందు హరి నీ హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి గౌడ్, జి.రామన్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఇటీవల ప్రభుత్వం ద్వారా నియమితులైన ధార్మిక సలహాదారు లు తమకు అత్యంత ప్రముఖులని అన్నారు. ధార్మిక విషయాలలో ఇటీవల సంభవిస్తున్న గందరగోళాలకు చెక్ పెట్టే శక్తి ఉన్న మహా పండితో పాసకులని వారు కొనియాడారు. ఆదివారం మాజీ టీటీడీ లోకల్ బోర్డు మెంబర్ రవి భీస్వా తో సహా ఆయనను కలిసి ధార్మిక విషయాలలో సూచనలు, సలహాలను దంపతులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ ,శేఖర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమానికి ప్రతీక గావ్ ఛలో- బస్తి ఛలో



హైదరాబాద్, మేజర్ న్యూస్: గావ్ ఛలో- బస్తి ఛలో కార్యక్రమం సేవా కార్యక్రమానికి ప్రతికగా నిలిచింది. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల నేపథ్యంలో, బీజేపీ పార్టీ రాష్ట్ర శాఖ పిలువు మేరకు మాదాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధకృష్ణ గావ్ చలో బస్తి చలో మాదాపూర్ ఇంచార్జి సెంట్రల్ ఫిల్మ్, సెన్సార్ బోర్డు మెంబర్, రంగారెడ్డి అర్బన్ డిస్ట్రిక్ట్, బిజెపి సెక్రటరీ చెన్నమనేని స్రవంతి నేతృత్వంలో గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం మాదాపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాత్యా ఎశ్రీనగర్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ మాదాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ గావ్ చలో- బస్తి చలో మాదాపూర్ ఇంచార్జి సెంట్రల్ ఫిల్మ్, సెన్సార్ బోర్డు మెంబర్, రంగారెడ్డి అర్బన్ డిస్ట్రిక్ట్, బిజెపి సెక్రటరీ స్రవంతి హాజరయ్యారు. గావ్ చలో బస్తి చలో కార్యక్రమం ద్వారా బస్తి సమస్య లు పరిష్కార మే లక్ష్యంగా స్థానికు లను మమేకం చేస్తూ సమస్యలను పరిష్కరిస్తామని కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకష్ణ గావ్ చలో బస్తి చలో ఇంచార్జి స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా గుడి శుభ్రం చేయడం, చెరువు సందర్శించి సమస్యలు తెలుసుకోవడం. బూత్ అధ్యక్షుల ఇంటి వద్ద పార్టీ జెండా కట్టడం, సీనియర్ నాయకులకు సన్మానం బూత్ అధ్యక్షులతో సమావేశ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి స్వామి, ఆనంద్, పట్టాభి బీజేవైమ్ నాయకులు శివ,శ్రవణ్, మంజు, మరియు స్థానిక నాయకులు రంజిత్, మహేష్ రవ్వ,



శ్రీనివాసరెడ్డి, అల్లాడి ప్రవీణ్, మధుకర్ రెడ్డి, బాల, అరవింద్ రెడ్డి, సత్యనారాయణ,ప్రభాకర్, ప్రకాష్ గౌడ్ మాదాపూర్ డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, కాలనీ వాసులు, బస్తీ వాసులు పలువురు హాజరు అయ్యారు.

# ఘనంగా అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వాస్తుపూజ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మధురా నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా వాస్తుపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ తాజా మాజీ డిప్యూటీ మేయర్ సెనగల ధనరాజ్ యాదవ్,ప్రణయ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన ముఖద్వారాలకు పూజను నిర్వహించి ప్రధాన ద్వారాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ మధురా నగర్ కాలనీలో సమీప ప్రాంతాల్లో ఎక్కడలేని విదంగా అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఆలయ కమిటీ సభ్యులను, కాలనీ వాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హేమంత్ రావు, విష్ణువర్ధన్ రావు, లింగయ్య, రాంబాబు, మద్దయ్య, హన్మంత్ రావు, రమేష్, కమల్ కుమార్, ఎస్ శ్రీనివాస్, నవీన్, రామ్ ప్రసాద్, అప్పుల రాజు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని అనాజిపురం గ్రామంలో పత్తి మిల్లుకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మహబూబ్‌బాద్ జిల్లా, దంతాలపల్లి మండలం నిదాన్‌పురం గ్రామానికి చెందిన కాగు గణేష్ (23) అనే యువకుడు వెంపటి గ్రామానికి చెందిన సంపత్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కు వెళుతున్న క్రమంలో అనాజిపురం గ్రామం వద్ద ట్రాక్టర్ బైకును ఢీకొట్టడంతో గణేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సంపత్ కు స్వల్ప గాయాలైనట్లు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని పొడిచెడు గ్రామంలోని బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు రోడ్డు ప్రక్కన పడి ఉన్న వ్యక్తిని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన టి.సుదర్శన్ రెడ్డిగా ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చేపూరు గ్రామ వాస్తవ్యులు, గుర్రంపోడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ నడ్డి శంకరయ్య-జానమ్మ దంపతుల కుమారుడు రాజు యాదవ్- భవాని ల వివాహ మహోత్సవం ఆదివారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, చనమల్ల జగదీశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ పంతులు,సూదిని జగదీశ్వర్ రెడ్డి,రంగినేని నరసింహ రావు, జాల చిన్న సత్తయ్య యాదవ్, వడ్డేగోని యాదగిరి గౌడ్, కమతం జగదీష్ రెడ్డి,మేడి వెంకన్న, వలిశెట్టి మధు,ఎరెడ్ల వెంకట్ రెడ్డి, టంగుటూరి సురేష్, విజయ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎ.కె.ఫౌండేషన్ ఆధ్వర్యంలో

సాగర్ సర్కిల్ పోలీస్ శాఖ సిబ్బందికి

# వ్యక్తిత్వ వికాస నైపుణ్యం పై సెమినార్ నిర్వహణ

**- సిఐ శ్రీనునాయక్**






నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : సాగర్ సర్కిల్ పరిధిలోని సాగర్,తిరుమలగిరి సాగర్, పెద్దవూర పోలీస్ స్టేషన్ సిబ్బందికి సాగర్ సిఐ శ్రీను నాయక్ సహకారంతో ఎ.కె. ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ట్రైన్ యువర్ టంగ్" అనే వ్యక్తిత్వ వికాస కార్యక్రమన్ని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు విజయ్ జదుపతి చే సాగర్ పోలీస్ స్టేషన్‌లోని మీటింగ్ హాల్‌లో నిర్వహించడం జరిగినది. ట్రైనర్ విజయ్ పోలీస్ సిబ్బందికి వివిధ వ్యక్తిత్వవికాస అంశాలగు పాజిటివ్ ఆటిట్యూడ్, కమ్యూనికేషన్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, బాడీ లాంగ్వేజ్ మొదలగు వాటి పైన సెమినార్ ఇచ్చి సిబ్బందితో ఆక్టివిటీస్ చేయించడం జరిగినది. సాగర్ సిఐ శ్రీను నాయక్ సెమినార్ ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారి వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబర్చడానికి వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరం అని, సాగర్ నియోజకవర్గంలో నిరుపేద యువతకి, నిరుపేద వర్గాలకి, సామాజిక మార్పు కై ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ కట్టెబోయిన అనిల్ కుమార్ సేవలు అభినందనీయం అని కొనియాడారు. హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ వృత్తిపరమైన విజయాలు సాధించడానికి వ్యక్తిత్వ వికాసం దోహదపడుతుంది అని ఈ కార్యక్రమాని సద్వినియోగం చేసుకునందుకు పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ విజయ్ జదుపతి, ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్, సాగర్ సిఐ శ్రీను నాయక్, ఎస్ఐ సంపత్, తిరుమలగిరిసాగర్ ఎస్ ఐ వీరశేఖర్, పెద్దవూర ఎస్ఐ వీరబాబు, ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోం గార్డ్స్, వివిధ సిబ్బంది సభ్యులు, ఎ.కె.ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఆర్థిక సాయం అందజేసిన పరమేష్ గౌడ్

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కాసుల బాలస్వామి అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా, విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు, సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెల్లా పరమేష్ యువసేన సభ్యులు జెల్లా కరుణాకర్, కొత్తపల్లి ప్రసాద్, ప్యాట నగేష్, ఓరుగంటి నాగరాజు, భోగ కమలాకర్, పవన్, సందీప్, రాజు పాల్గొన్నారు.

# లూథరన్ చర్చిలో ఈస్టర్ పండగ ప్రత్యేక ప్రార్థనలు

**మాజీ కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్**



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లో లూథరన్ చర్చ్ పాస్టర్ ఎడ్ల రాజేశ్వరరావు పిలుపుమేరకు చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసిన శిరీష మోహన్ నాయక్ మాట్లాడుతూ మానవాళికి శాంతిసందేశం అందించేందుకు,సత్యం గొప్పతనాన్ని వివరించేందుకు యేసుక్రీస్తు తిరిగి జన్మించిన పర్వదినం ఈస్టర్ పండుగ అనీ తెలియజేస్తూ క్రైస్తవ మిత్రులందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లూథరన్ చర్చ్ పాస్టర్ రాజారావు సంఘ సభ్యులు పిల్లి శ్రీనివాస్, జి. కోటేశ్వరరావు, ఎడికే ప్రసాద్, వినోద్ కుమార్, నాగార్జున, దేగల శిరోమణి, కోరే ప్రేమ్, ప్రియాంక, సునీత, నవరత్నకుమారి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం సుల్తాన్ పురం గ్రామ వాస్తవ్యులు ఏలు కొండ శ్రీనయ్య-అలివేలు దంపతుల కుమారుడు తిరుమలేష్-శివానిల వివాహ మహోత్సవం ఆదివారం కొండమల్లేపల్లి జనప్రియ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌పురం మాజీ సర్పంచ్ రంగమ్మ చంద్రమౌళి, మాజీ వార్డు మెంబర్ యాదయ్య, యాదయ్య పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలో నేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించనున్నట్లు పీఏసియస్ ఛైర్మన్ గూదె బాల్‌నర్సింహ తెలిపారు. మండలకేంద్రంతో పాటు హాజీపూర్, నాగినేనిపల్లి గ్రామాలలో వరిధాన్యం కేంద్రాలు ప్రారంభం కానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

## - ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

## - పెన్‌పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నేరాలు తగ్గించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందని పెన్‌పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ అన్నారు. ఆదివారం అనాజిపురం, మాచారం గ్రామాల్లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెమెరాలు ద్వారా 50% నేరాలను అదుపు చేయవచ్చని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని అందుకే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు స్థానికులు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కెమెరాలు నిర్వహిస్తాయని వాటి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ప్రతి గ్రామంలోని ప్రధాన కూడళ్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఆదివారం నాయి బ్రాహ్మణ సమావేశం రాచమల్ల తిరుపతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం జిల్లా ఉపాధ్యక్షులు నాగెల్లి వలి పాల్గొని వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి 30 కోట్లు 100 కోట్లు విద్యుత్ బకాయి సబ్సిడీకి ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ ఏ మూలానికి సరిపోదని నాయి బ్రాహ్మణులకు మహిళ వృత్తిదారులకు 500 కోట్లు కేటాయించాలని కరోనా వచ్చినప్పటినుండి ఇప్పటివరకు వృత్తి నడవక నాన్న ఇబ్బందులు పడి మా వృత్తిలోనికి కార్పొరేట్ సెలూన్లు రాకుండా అడ్డుకట్ట వేయాలని మాకు జీవో ఇవ్వాలని మా సంక్షేమానికి మా అభివృద్ధికి రుణాలు ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న ఉచిత విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని భారీగా నష్టపోతున్న నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని ఇండ్లు లేని పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వం మాకు ఇంకా 500 కోట్లు కేటాయించాలని అంతేకాకుండా వృత్తి శిక్షణ మహిళలకు బ్యూటీ పార్లర్ శిక్షణ ఇవ్వాలని గత ప్రభుత్వం బీసీ బందు కింద లక్ష రూపాయలు వృత్తిదారులు అందరికీ ఇవ్వలేదని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులను గుర్తించి రాజీవ్ యువ వికాస్ పథకంలో నాయి బ్రాహ్మణులను గుర్తించాలని 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వ హాస్టల్లో హాస్పటల్లో పోలీస్ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలని దేవస్థానం కళ్యాణకట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులను పర్మిట్ చేయాలని తెలంగాణ ప్రతి ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లో బార్బర్ షాప్ నెలకొల్పాలని గ్రామీణ పట్టణ ప్రాంత నాయి బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలని నాయి బ్రాహ్మణలుకు ప్రత్యేకంగా ఐడి కార్డు ఇవ్వాలని కోరారు అదేవిధంగా జూన్ నెలలో అన్ని మండలాలలో గ్రామాలలో నూతన కమిటీలను ఎన్నుకోవాలని ఆగస్టులో జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాయి బ్రాహ్మణ సంఘం తరఫున సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాగేల్లి రాములు పట్టణ అధ్యక్షులు నాగేల్లి పాండు నాగేల్లి కృష్ణ నాగేల్లి నగేష్ కడారి దయాకర్ నాగలి ప్రభాకర్ రాచమల్ల విజయ్ జంపాల భార్గవ్ రాచమల్ల ప్రభాకర్ రాచమల్ల మహేష్ జంపాల మధు రాచమల్ల వినోద్ నాగేల్లి భాను ప్రజ్ఞాపురం విగ్నేష్ రాచమల్ల ఉమాపతి దడిపల్లి సతీష్ పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ పకీరు లావణ్య దేవేందర్ రెడ్డికి సన్మాన పత్రం బహుకరణ

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామ మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డికి స్థానిక గౌస్ కొండ పోతన రచయిత శ్రీ డా.పాండాల మహశ్వర్ " సుకృత వరేణ్యుల లావణ్య దేవేందర్ దంపతులు" అఃటూ చక్కని సేవాదృక్పథం కలిగిన పుణ్యసుకృత వరేణ్యులు అంటూ చక్కటి సీసమాళిక వృత్తాలలో భావవ్యక్తీకరణ చేసి సన్మాన పత్రాన్ని వారికి ఆదివారము బహుకరించారు. కవి పాండాల మహేశ్వర్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు జేజేలమల్లేశం, మన్నే శ్రీనివాస్ రెడ్డి, మునుకుంట్ల సుమన్ మల్లేశ్ గౌడ్, భూపాలరెడ్డి పాల్గొన్నారు.



# గెలుపు ఓటములు సహజం

## - న్యాయవాది రాజేందర్ రెడ్డి





భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం ఆర్కిటిక్ ఓవర్సిస్ ఎడ్యుకేషన్, చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోట కొండూర్ ప్రీమియమ్ లిగ్ 2025 క్రికెట్‌ను ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది సామా రాజేందర్ రెడ్డి, చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎం డి, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామలా భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్స్ పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉద్దేశ్యంతో, శారీరకంగా మానసికంగా ఉండేందుకు ఈ క్రీడలు ఉపయోగ పడతాయని అన్నారు. 20 నుంచి 27 తేదీ వరకు ఆటలు కొనసాగుతాయని 22 టీములు ఈ ప్రీమియం లీగ్ పాల్గొంటున్నాయని తెలిపారు. స్నేహపూరితమైన వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని అన్నారు. గెలుపు ఓటమిలో సహజమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి, కర్రె ప్రవీణ్, గోగికార్ సంపత్, బచ్చ ప్రదీప్, షీలా మహేష్, బీమార్జున్, బాల్దా మనోజ్, బొజ్జ అవినాశ్, క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత

## ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ సువర్ణ లక్ష్మి (సవార్ లచ్చమ్మ) అమ్మవారి పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఊరుకు పెద్ద దిక్కు గా ఉండి ప్రజల బాగోగులను చూసుకోవడానికి అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు దేశ్ముఖ్ జెన్నారెడ్డి సుధీర్ రెడ్డి సేవలను కొనియాడుతూ ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు యాస సోమి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న, అనుప్ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

